వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలి

- నిర్మల్ ఎమెల్యే మహేశ్వర్ రెడ్డి
- ఘనంగా వివేకానంద జయంతి

నిర్మల్‌అర్బన్ : వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, జనవరి 12 : యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఎమెల్యే మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ యువజన, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక వివేకానంద చౌక్‌లోని వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు తదితరులున్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శివకుమార్, అల్లాడి సూర్యనారాయణ, కృష్ణంరాజు, కిన్నెర రవి, నరేశ్, ప్రణయ్, సాయి కృష్ణ తదితరులున్నారు.

నిర్మల్ టౌన్, జనవరి 12 : తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అలాగే ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి శశికుమార్, స్ఫూర్తి నిర్మాణ్ సంఘం ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు.

కుంటాల : అందకూర్‌లో స్వామి వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ముధోల్ : వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హిందూవాహిని కార్యకర్తలు

కార్యక్రమంలో అంగ జగదీశ్, సాయిచరణ్, నితిన్, గణేశ్, అజయ్, యశ్వంత్, రాహుల్, వినోద్, రాహుల్ తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో..

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 12 : నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జే భీమారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్. నాగేశ్వర్, ప్రోగ్రాం ఆఫీసర్ వీ సరితా రాణి, డీఈవో ఆఫీస్ సిబ్బంది ప్రవీణ అధ్యాపకులు పాల్గొన్నారు.

వివేకానంద స్ఫూర్తితో ముందుకెళ్లాలి

భైంసా, జనవరి 12 : స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. భైంసాలోని వివేకానంద చౌరస్తాలో వివేకానంద చిత్రపటానికి పూజలు చేసి ఆయన మాట్లాడారు. అనంతరం హిందూవాహిని, ఏబీవీపీ, వివేకానంద చౌక్ సభ్యులు, విద్యాభారతి కళాశాల పలువురు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూమోల్ల దత్తాత్రి, గంగాప్రసాద్, డా. కుమార్ యాదవ్, వెంకటేశ్, విఠల్, రవీందర్, సత్యనారాయణ, తోట రాము, దినేశ్, ఆకుల రంజిత్, తోట విజయ్, రావుల పోశెట్టి, డా. ముత్యం రెడ్డి, నాని, విద్యాభారతి కళాశాల కరస్పాండెంట్ రవి, భోజన్న, అధ్యాపకులు ఉన్నారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, జనవరి 12 : స్వామి వివేకానంద విగ్రహానికి, చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కామోల్ గ్రామంలో ప్రభుత్వ పిల్లల వైద్య నిపుణుడు విజయానంద్, రూరల్ సీఐ నైలు, ఎస్ఐ శ్రీకాంత్‌లను గ్రామస్తులు పూలమాల శాలువాతో సన్మానించారు. పీఏసీఎస్ చైర్మన్ అమెడ దేవేందర్, ఏఈవో ఆకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, జనవరి 12: ఖానాపూర్‌లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, లారీ అడ్డ వద్ద వివేకనంద విగ్రహానికి ఉపాధ్యాయులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ అబ్దుల్ హైమాద్, నాయకులు పడాల ప్రభాకర్, ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి కార్యతం సంతోష్ పాల్గొన్నారు.

పెంబిలో..

పెంబి, జనవరి 12: మండల కేంద్రంలో శ్రీ చేయూత యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువజనసంఘం నాయకులు రవి, నరేందర్, సతీశ్, ఆశోక్, మల్లపల్లి సందీప్, రాకేశ్, షారూక్‌ఖాన్, వేణు, పోషం, బీజేపీ నేత సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, జనవరి12 : ముధోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న మాట్లాడుతూ చికాగో వేదికగా భారతదేశ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. బీజేపీ మండల ఇన్‌చార్జి తాటివార్ రమేశ్, మాజీ ఉప సర్పంచ్ దశరథ్, నాయకులు ధర్మపురి సుదర్శన్, సోమేశ్ పటేల్, ధర్మపురి శ్రీనివాస్, సప్పటోళ్ల పోతన్న, అనిల్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, జనవరి 12 : మండలంలోని విట్టాపూర్, అందకూర్‌తోపాటు పలు గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతినినిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌లు దాసరి కిషన్, లక్ష్మీ రమేశ్, నాయకులు ఎర్రోజు ప్రశాంత్, అశోక్ ఉన్నారు.

పలువురి రక్తదానం

బాసర, జనవరి 12 : బాసరలో పలువురు యువకులు రక్తాన్ని దానం చేశారు. 50 మంది వరకు రక్తాన్ని దానం చేశారు. ఈ రక్తాన్ని నిజామాబాద్‌కు తరలించనున్నట్లు వైద్యులు తెలిపారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాసరలో..

బాసర, జనవరి 12 : కుబీర్, చొండి, సొనారి గ్రామాల్లో వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌లు పానాజీ మీరా, విజయ్‌కుమార్, ప్యాట సతీశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, బొయిడి విఠల్, వడ్నం నాగేశ్వర్, పుప్పాల సంజీవ్, అరవింద్ పాల్గొన్నారు.

వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

మామడ, జనవరి 12 : పొనకల్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరణ పొనకల్ హిందూ వాహిని ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. హిందూవాహిని కార్యదర్శి కందుల హరీశ్, ఇందూరు శివకుమార్, చింతకుంట శ్రీనివాస్, సర్పంచ్ భూమేశ్వర్, డీసీసీబీ డైరెక్టర్ హరీశ్‌రావు, కొండ్ర రాజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, లింగన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు

అధికారులు జవాబుదారీగా ఉండాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు

దస్తురాబాద్, జనవరి 12 : ప్రజలు, ప్రజాప్రతినిధులకు అధికారులు జవాబు దారీగా ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీపీ సింగకి కిషన్ అధ్యక్షతన శుక్రవారం మండల సమావేశం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను వివరించారు. పశు సంవర్ధక, ఎక్సైజ్ శాఖ, ఐటీడీఏ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. వీరికి నోటీసులు పంపించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ప్రతి గ్రామానికి మంచినీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పోడు భూముల్లో పాత బావుల్లో పూడికతీతను అధికారులు అడ్డుకోవద్దని సూచించారు. అందరం కలిసి మండల అభివృద్ధికి కృషి చేద్దామని పేర్కొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల ను పంపిణీ చేశారు. జడ్పీటీసీ సంతపూరి శారద, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫిక్,వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, తహసీల్దార్ ఎండీ జాకీర్, ఎంపీవో అనిల్ కుమార్, గోపాల్ కిషన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

లక్ష్మణచాంద, జనవరి 12 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం డీఎస్పీ గంగారెడ్డి సందర్శించారు. ఈ సంద ర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. సోన్ సర్కిల్ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కేసులను సత్వరం పరిష్కరించాలని సూచించారు. పోలీస్ విధులకు సంబంధించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్, స్థానిక ఎస్ఐ శ్రీకాంత్, సోన్ ఎస్ఐ రవీందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ గంగారెడ్డి

పార్లమెంట్, రాష్ట్రపతి భవన్ సందర్శన

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 12 : వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్మల్ విజయ పాఠశాల బృందం శుక్రవారం పార్లమెంట్, ఎర్రకోట, రాష్ట్రపతి భవన్‌ను సందర్శిం చారు. పార్లమెంట్ కార్యదర్శి విద్యార్థులకు రాజ్యసభ, లోక్‌సభలను చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అంబారాణి, కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పరీక్ష ఫీజు 17 వరకు చెల్లించవచ్చు

భైంసా, జనవరి 12 : డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సార్వత్రిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారి బీఏ, బీకాం, బీఎస్సీ థర్డ్ ఇయర్ 5వ సెమిస్టర్, సెకండియర్ థర్డ్ సెమిస్టర్ పరీక్ష ఫీజు 17వ తేదీ వరకు చెల్లించవచ్చని, భైంసాలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మధు తెలిపారు. యూజీ ప్రథమ, ద్వితీయ, తృతీయ, బీఏ, బీకాం, బీఎస్సీలో స్పాట్ అడ్మిషన్ తీసుకోవడానికి ఈనెల 31వ వరకు పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలని పేర్కొన్నారు.

కనులపండువగా కుడారై మహోత్సవం

భైంసా, జనవరి 12 : వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కుడారై మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పొన్కల్‌లో..

మామడ, జనవరి 12 : మండలంలోని పొన్కల్ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కుడారై ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వ హించారు. పాయసాన్ని స్వామి వారికి నైవేద్యంగా సమ ర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పరికి పండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్ అర్బన్, జనవరి 12 : నిర్మల్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. కుడారై ఉత్సవం నిర్వహించారు. గోదాదేవి పల్లకీ సేవను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ ధర్మకర్తలు శ్రీనివాస్, గంగాధర్, రాజేశ్వర్, దేవేందర్, అరవింద్, లక్ష్మీనారాయణ, రంగు రవి కిషన్, అర్చకులు నవీన్ ఉన్నారు.

మామడ : పెద్ద సంఖ్యలో పొన్కల్ వెంకన్న ఆలయానికి తరలివచ్చిన మహిళలు

భైంసా : పూజల్లో పాల్గొన్న మహిళలు

చెరువులు, సరస్సుల రక్షణకు చర్యలు

నిర్మల్‌టౌన్ : మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

నిర్మల్ టౌన్, జనవరి 12 : నిర్మల్ జిల్లాలో చెరువులు, సరస్సులు జల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాల యంలో శుక్రవారం చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో చెరువులు ఆక్రమణకు గురికాకుండా సర్వే నిర్వహించి భూమి సరిహద్దులు గుర్తించాలన్నారు. చెరువుల భూములు ఆక్రమణకు గురైతే వారిపై చర్య తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, ల్యాండ్ రికార్డు సర్వే మున్సిపల్ అధికారులు, పోలీసులు సమన్వయంతో భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. డీఎస్పీ గంగారెడ్డి, ఆర్డీవో రత్నకల్యాణి, ఈఈ రామారావు, ల్యాండ్ రికార్డు సర్వే అధికారి సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ రాజుపాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సందర్శన

లక్ష్మణచాంద, జనవరి 12 : పొట్టపెల్లి(కే) గ్రామ పంచాయతీని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించారు. మండల సందర్శనకు నూతనంగా వచ్చిన అదనపు కలెక్టర్‌ను గ్రామ సర్పంచ్ పుల్వాజీ హైమావతి, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరొద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎంపిక

ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్, జనవరి 12 : మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీలు ఇటీవల వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. కాగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నూతన ఎంపీపీగా ఎండీ రజాక్, వైస్ ఎంపీపీగా అంగోళ్ల నర్సారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదాం

భైంసా మండలాన్ని అందరూ కలిసి కట్టుగా అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీని ఆయన సన్మానించారు. ఎంపీడీవో గోపాల కృష్ణా రెడ్డి, ఎంపీవో మోజమ్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నిర్మల్ టౌన్, జనవరి 12 : నిర్మల్‌లోని విజయనగర్ కాలనికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆకుల సుదర్శన్ కుటుంబాన్ని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. సుదర్శన్ తల్లి భోజమ్మ ఇటీవలే మరణించడంతో కుటుంబాన్ని పరామర్శించారు. టీపీబీవో సుమలత, నాయకులు రమణారావు, వెంగల్‌రావు, రాము, కుండలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కల దుప్పికి గాయాలు

పెంబి, జనవరి 12 : కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయపడింది. ఈ ఘటన నాగాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అటవీ ప్రాంతం నుంచి చుక్కల దుప్పిని కుక్కలు తరమడంతో నాగాపూర్ గ్రామంలోకి వచ్చింది. స్థానికులు కుక్కలను తరిమి చుక్కల దుప్పిని రక్షించారు. ఆనంతరం అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఎఫ్‌బీవో శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

భైంసాటౌన్, జనవరి 12 : అంతర్జాయతీ యువజన దినోత్సవం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమైంది. రూరల్ సీఐ నైలు, డీఎల్‌పీవో శివకృష్ణ, ఎస్ఐ శ్రీకాంత్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పురస్కారం అందజేత

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 12 : నిర్మల్ జిల్లా అనంత్‌పేటకు చెందిన యువ కవి, కళాకారుడు పోలీస్ భీమేశ్ ఉత్తమ యువ రచయిత పురస్కారాన్ని అందుకున్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా ఐఏఎస్ అధికారి చింతల శ్రీనివాస్, నటుడు షేకింగ్ శేషు నుంచి పురస్కారాన్ని అందుకున్నారు.

ముగ్గుల పోటీలు

నిర్మల్ టౌన్, జనవరి 12 : జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవనంలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్ర వారం మహిళలకు ముగ్గులు, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి లక్ష్మి, నాయకులు అనసూయ, సునంద, జమున, గంగవ్వ, రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం

కుంటాల, జనవరి 12 : మండల కేంద్రానికి చెందిన పందెన శ్రీనివాస్ ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి ఇంటి తాళం పగులగొట్టి దొంగలు అర తులం బంగారం, 10 తులాల వెండి, రూ. 10 వేల నగదు ఎత్తుకెళ్లారని ఎస్ఐ పేర్కొన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించారు.

ఆలయ విగ్రహాల కోసం విరాళం

మార్కండేయ సంఘం సభ్యులకు చెక్కును అందిస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

దిలావర్‌పూర్ జనవరి 12 : మండలంలోని కాల్వ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ ఆలయంలో విగ్రహాల ఏర్పాటు కోసం మాజీ డిప్యూటీ స్పీకర్ ఐండ్ల భీంరెడ్డి చిన్న కుమారుడు ఐండ్ల చంద్రమోహన్‌రెడ్డి రూ. 2 లక్షల 35 వేల చెక్కును శుక్రవారం మార్కండేయ సంఘం సభ్యులకు అందజేశారు. అనంతరం సంఘం సభ్యులు ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు. సర్పంచ్ ఆడెపు తిరుమల, కాల్వ ఆలయ మాజీ చైర్మన్ ఇప్ప సర్సరెడ్డి, ఆడెపు శ్రీనివాస్, నర్సయ్య, స్వామి న్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ అర్బన్, జనవరి 12 : అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్ని మాపక అధికారి డీ జయం త్‌రామ్ పేర్కొన్నారు. నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ సంతోష్ పెట్రోల్ బంకులో అగ్ని ప్రమాదాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అన్ని పరికరాలు ఉండాలని సూచించారు.

ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్న అగ్ని మాపక శాఖ అధికారులు

భైంసా సీఐ శ్రీను బదిలీ

భైంసా, జనవరి 12 : భైంసా పట్టణ సీఐ శ్రీను బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 బదిలీల్లో భాగంగా ఆయనను బదిలీ చేస్తూ పోలీసు శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో జగిత్యాల డీసీఆర్‌బీలో పనిచేస్తున్న డీ రాజారెడ్డికి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అధ్యాపకుల నిరసన

భైంసా, జనవరి 12 : భైంసాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకు లు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ జుఫేషా సుల్తానా తమను అకారణంగా అసభ్య పదజాలంతో మాట్లాడుతూ అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టామని తెలిపారు. ఇదే విషయమై ప్రిన్సిపాల్ జుపేషా సుల్తానాను వివరణ కోరగా విధుల నిర్వహణపై తాను సక్రమంగా వ్యవహరిస్తుండడంతో కావాలనే లెక్చరర్లు ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు.

అయోధ్య అంక్షితల అందజేత

ఖానాపూర్, జనవరి 12 : అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అంక్షిత లను శుక్రవారం నాయకులు గాంధీనగర్, అశోక్‌నగర్, శాంతి నగర్ కాలనీల్లో ఇంటింటికీ అందజేశారు. ముందుగా అంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడు ప్రత్యేక పూజలు చేశారు. రాముడి ఆలయ నిర్మాణ విశిష్టతను భక్తులకు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కావాలి సంతోష్, త్రివేందర్, బాబన్న, రాజేశ్వర్, నర్సయ్య భక్తులు పాల్గొన్నారు.

ఎలగడపలో..

కడెం, జనవరి 12 : మండలంలోని ఎలగడప గ్రామంలో అయోధ్య రాములోరి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామం నుంచి డీజే పాటలతో ఎలగడప పురవీధుల గుండా ఊరే గింపు నిర్వహించిన అనంతరం అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, భక్తులు పాల్గొన్నారు.

భైంసాటౌన్ : శోభాయాత్రలో లింగా గ్రామస్తులు

లింగాలో..

భైంసాటౌన్, జనవరి 12 : మండలంలోని లింగా గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో శోభాయాత్రలో పాల్గొన్నారు. సర్పంచ్ దుప్పె గణేశ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

కుంటాల, జనవరి 12 : జనవరి 22 వరకు జరిగే ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. ఓలాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవ త్సరాలు నిండిన యువతీ, యువకులు దర ఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జనవరి 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఓటరు అవగాహన కార్యక్రమంలో ఆయా సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు బీఎల్వోలు పాల్గొన్నారు.

కుంటాల : ఓలాలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్

ఓటరు జాబితాను సరిచూసుకోండి

లక్ష్మణచాంద, జనవరి 12 : ఓటర్లు తమ ఓటరు జాబితా వివరాలను సరిచూసు కోవాలని తహసీల్దార్ శ్రీలత తెలిపారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో స్వీప్ కార్యక్ర మంలో భాగంగా గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు తమ వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఏమైనా పొరపాట్లు ఉంటే స్థానిక బీఎల్వోల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్, బీఎల్వోలు, ఆయా గ్రామాల ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరయ్య పండుగ

ఖానాపూర్ రూరల్, జనవరి 12 : ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో శుక్రవారం కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీరయ్య పండుగ జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బీరయ్య దేవుడికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది నర్సయ్య, పెద్ది బీరయ్య, పెద్ది మల్లేశ్, బీరయ్య, కుర్మ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.